# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 21.5.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 327 ‖ వెల (Price) రూ.6.50

త్రయోదశి

మంగళవారం, సూర్యోదయం: 5-43, సూర్యాస్తమయం: 6-43. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: త్రయోదశి సాయంత్రం 5-39 వరకు. నక్షత్రం: చిత్త ఉదయం 5-46 వరకు, తదుపరి స్వాతి. వర్జ్యం: పగలు 11-51 నుంచి పగలు 1-35 వరకు. రాహుకాలం: పగలు 3-27 నుంచి సాయంత్రం 5-04 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-19 నుంచి ఉదయం 9-11 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-06 నుంచి రాత్రి 11-50 వరకు. అమృతకాలం: రాత్రి 10-14 నుంచి రాత్రి 11-58 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




**ప్రపంచ అథ్లెటిక్స్‌లో తెలంగాణ 'దీప్తి'**

పారా అథ్లెటిక్స్ వరల్డ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం

పారిస్ పారాలింపిక్స్‌కు బెర్తు ఖరారు చేసుకున్న యువ అథ్లెట్

› 14

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



## మూడ్రోజులు విస్తారంగా వర్షాలు

రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వానలు

పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

› 10




## రేపటి నుంచి జూనియర్ డాక్టర్లు సమ్మెలోకి..

స్టైపెండ్ ఆలస్యంపై ఆవేదన

గౌరవ వేతనం ఎగవేతపై ఫైర్

ఏపీ కాలేజీల్లో 15 శాతం తెలంగాణ కోటాకు డిమాండ్

› 6



## పసిడి పరుగుల హైధరబాద్

ఆల్‌టైమ్ గరిష్ఠ ధర నమోదు

24 క్యారెట్ తులం 75,160

22 క్యారెట్ రూ.68,900

నెల రోజుల్లో 5 శాతం వృద్ధి

› 8



## ఏసీబీకి చిక్కిన అవినీతి అధికార్లు

ఇంటి అనుమతి కోసం లంచం పట్టుబడిన జీపీ కార్యదర్శి

భూమి రిజిస్ట్రేషన్‌కు 5వేలు తీసుకుంటూ దొరికిన తహసీల్దార్, ధరణి ఆపరేటర్

రూ.7 వేలతో పట్టుబడిన పంచాయతీరాజ్ ఉద్యోగి

› 12



## పట్టభద్రుల గొంతుకనవుతా

**శాసనమండలిలో గళ మెత్తుతా**

**అన్ని వర్గాలకు కాంగ్రెస్ మోసం**


**పత్రాలిచ్చి ఫోజులు కొట్టిందెవరో ఉద్యోగాలిచ్చిందెవరో తెలుసు**

**గులాబీ సైనికుల దీవెనలే బలం**

**సమన్వయంతో ముందుకెళ్తా**

**వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి**

› 3



### వడ్లు వేగంగా కొంటున్నం..

యాసంగి వడ్లను వేగంగా కొంటున్నం. ఇప్పటికే 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినం. మూడ్రోజుల్లో డబ్బులు చెల్లిస్తున్నం. ఇంత వేగంగా ఏ రాష్ట్రంలోనూ కొంటలేరు.

**- మంత్రి పొంగులేటి**



**ఎక్కడి ధాన్యం అక్కడే** | సిద్దిపేట జిల్లా నారాయణపేట కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు



### తడిసిన వడ్లనూ కొంటున్నం

మా సర్కార్ గత ప్రభుత్వం తరహా కాదు. తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నం. రైతులు తెచ్చిన ధాన్యానికి ఎక్కడైనా తరుగుతీసినట్టు మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం.

**- మీడియాతో మంత్రులు**



**ఇంకెప్పుడు కొంటరు?** | వడ్లు కొనాలంటూ కామారెడ్డి జిల్లా బీబీపేట్‌లో రాస్తారోకో చేస్తున్న మల్కాపూర్ గ్రామ రైతులు

# రూ. 500 బోనస్ సన్నాలకే

## దొడ్డు వడ్లకు ధోకా

- ఎన్నికల వేళ ధాన్యానికి బోనస్ ఇస్తామని హామీ
- సన్నమో, దొడ్డో చెప్పకుండా అప్పుడు దాటవేత
- ఇప్పుడు సన్న వడ్లకే బోనస్ అంటూ ప్రకటన
- బహిరంగ మార్కెట్లోనే సన్నాలకు భారీ డిమాండ్
- ఇక సర్కారు ఇచ్చే బోనస్‌తో ప్రయోజనమేంది?
- రాష్ట్రంలో సన్న వడ్లు సాగయ్యేది కేవలం 30%
- ఒక్క దెబ్బతో 70% మందికి బోనస్ ఎగవేత › 10

'రైతులు ఎంత ధాన్యం పండించినా రూ.500 బోనస్ ఇచ్చి మరీ కొంటం'.. ఇదీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ. గ్యారెంటీల జాబితాలోనూ దాన్ని చేర్చింది. అధికారంలోకి వచ్చాక మాట మార్చింది. సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామంటూ తాజాగా ప్రకటించి.. మెజార్టీ రైతులకు మొండిచెయ్యి చూపించింది.

# వడ్లు కొనే బాధ్యత కలెక్టర్లదే



మీడియా సమావేశంలో క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడిస్తున్న మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

- సన్నవడ్లు పండించే రైతులకే రూ.500 బోనస్
- విడతల వారీగా మిగతా ధాన్యానికీ వర్తింపు
- ఎన్డీఎస్‌ఏ సూచన మేరకే కాళేశ్వరానికి రిపేర్లు
- ప్రాజెక్టు కింది రైతులకు నష్టం కలగనివ్వం
- స్కూళ్ల నిర్వహణకు 'అమ్మ ఆదర్శ కమిటీలు'
- జూన్ 2న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలు
- సోనియాతోపాటు ఉద్యమకారులకూ ఆహ్వానం
- రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలు

### మేడిగడ్డపై కేసీఆర్ మాటే నిజం

- బరాజ్ కుంగుబాటుపై ఇన్నాళ్లూ రాద్ధాంతం.. రిపేర్లు వదిలి రాజకీయం
- బరాజ్ పునరుద్ధరణపై కేసీఆర్ చెప్పినా పెడచెవినపెట్టిన కాంగ్రెస్ సర్కార్
- ఎన్నికల్లో లబ్ధికోసం కేసీఆర్‌పై బద్నాం... లక్షల ఎకరాల్లో పంట నష్టం
- అన్నదాతల ఆగ్రహంతో దిగొచ్చిన ప్రభుత్వం.. మరమ్మతులకు నిర్ణయం

› 10

హైదరాబాద్, మే 20 (నమస్తే తెలంగాణ): ధాన్యం కొనుగోలు బాధ్యత కలెక్టర్లదేనని రాష్ట్ర మంత్రిమండలి స్పష్టం చేసింది. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని ఆదేశించింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్‌ఏ) సూచనలను అనుసరించి కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టాలని నిర్ణయం తీసుకొన్నది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకల నిర్వహణకు ఎన్నికల కమిషన్ అనుమతి కోరాలని, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీతో పాటు రాష్ట్రం కోసం పోరాడినవారిని వేడుకలకు ఆహ్వానించాలని నిర్ణయించింది. ఎన్నికల కమిషన్ అనుమతితో సోమవారం సాయంత్రం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రిమండలి సమావేశమైంది. ఇందులో తీసుకున్న నిర్ణయాలను సమాచారశాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. ధాన్యం కొనుగోలుపై › 10వ పేజీలో

## మరో హామీని తుంగలో తొక్కినట్టే

- కాంగ్రెస్ బోనస్ పెద్ద బోగస్
- రైతులను దారుణంగా దగా చేసింది
- సన్నవడ్లకే బోనస్ అని ఎట్లంటరు?
- ప్రభుత్వ దమననీతిని ఎండగట్టాలి
- పట్టభద్రుల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి
- మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపు



హైదరాబాద్, మే 20 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరో ఎన్నికల హామీని తుంగలో తొక్కిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. నిరుద్యోగులకు నెలకు రూ.4వేల భృతి ఇస్తామని హామీ ఇచ్చి, ఆ తర్వాత తామలా చెప్పలేదంటూ అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు బోనస్ విషయంలోనూ రైతులను దారుణంగా మోసం చేసిందని దుయ్యబట్టారు. వరికి › 10వ పేజీలో



కొల్లాపూర్ పట్టణంలో బీఆర్‌ఎస్ కార్యకర్త నర్సింహ ఇంటి గోడలను, రేకులను అక్రమంగా జేసీబీతో కూల్చుతున్న దృశ్యం

## పేదోడి ఇంటిపైకి బుల్డోజర్

- బీఆర్‌ఎస్‌కు ఓటేశారని కాంగ్రెస్ నేత ప్రతీకారం
- కౌన్సిలర్ భర్త ప్రోద్బలంతో సోదరుల మధ్య తగాదా
- వివాదం కోర్టులో ఉండగానే ఇల్లు కూల్చివేత › 3

## ఇరాన్ అధ్యక్షుడు రైసీ దుర్మరణం

- హెలికాప్టర్ ప్రమాదంలో విదేశాంగ మంత్రి సహా ఎనిమిది మంది మృతి
- తాత్కాలిక దేశాధ్యక్షుడిగా మొఖ్బర్
- మా ప్రమేయం లేదు: ఇజ్రాయెల్
- ఇరాన్‌కు అండగా ఉంటాం:భారత్



న్యూఢిల్లీ, మే 20: హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ (63) దుర్మరణం పాలయ్యారని ఆ దేశ అధికారిక మీడియా 'ఐఆర్ఎన్‌ఏ' సోమవారం ధ్రువీకరించింది. ప్రమాదంలో రైసీతోపాటు విదేశాంగ మంత్రి హుస్సేన్ ఆమిర్-అబ్దొల్లాహియన్ (60) సహా మొత్తం 8 మంది మరణించారని తెలిపింది. దుర్ఘటనలో ఏ ఒక్కరూ ప్రాణాలతో › 7వ పేజీలో

# వెలుగు రేఖల తెలంగాణ

**విద్యుత్తు రంగంలో అగ్రగామిగా రాష్ట్రం**

**కేసీఆర్ పాలనలో చీకటి నుంచి వెలుగులకు**

**రాష్ట్ర విద్యుత్తు విజయాలు దేశానికి పాఠాలు**

**రెప్పపాటైనా కరెంటుపోని రాష్ట్రంగా ఖ్యాతి**

**పారిపోయిన పవర్ హాలిడేలు, కరెంట్ కోతలు**

**పవర్ కట్ నుంచి మిగులు విద్యుత్తు స్థాయికి**

**తెలంగాణ పదేండ్ల ప్రస్థానంపై ప్రత్యేక కథనం**

10th పదేండ్ల మన తెలంగాణ

'తెలంగాణ ఏర్పడితే ఈ ప్రాంతమంతా అంధకారం అవుతుంది. కరెంట్ తీగలు బట్టలారేసుకోవడానికి తప్ప ఎందుకూ పనికి రావు'.. సమైక్య రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇవి. అంటే అప్పటికి తెలంగాణ పరిస్థితి ఎంత దుర్భరంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. కానీ, ఆ వెక్కిరింతలనే అభివృద్ధి మెట్లుగా చేసుకొని పదేండ్లలో తెలంగాణ విద్యుత్తు వెలుగుల మాగాణంగా మారింది. కేసీఆర్ నాయకత్వంలో విద్యుత్తు కోతల్లేని రాష్ట్రంగా వెలిగింది. › 2